14-12-82

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — మంగళవారం — 14-12-82 — సంపుటం: 69 — సంచిక: 250 — పుటలు: 6 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి మంగళవారం కాళ్ళ సంబంధిత వర్ణాంగ్ల చిత్రాలతో కథనాలు సమకాలీన వార్తలతో ఎలువడుచున్నది. తప్పక చదవండి

ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు;
ఫోన్: 63097 (3 లైన్లు), 74420
హోటల్ చంద్ర
అన్ని ఆధునికవసతులతో కూడిన A/C-Non A/C లాడ్జింగ్
పూర్ణానందంపేట, విజయవాడ-16.
ఈ నంబర్లకు మీ కంటికి మా ప్రథమ వార్షికోత్సవం సమస్కృతులు

నాలుగుచోట్ల ఇం. కాం. అభ్యర్థులమార్పు

హైదరాబాదు, డిసెంబర్ 13.

కాంగ్రెస్ (ఐ) పార్టీ నాలుగు శాసన సభస్థానాలకు అభ్యర్థులను మార్పుచేసింది. ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి పి. పి. సి. అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి సోమవారం సాయంత్రం విలేకరుల గోష్ఠిలో ఈ మార్పులను ప్రకటించారు.

శ్రీ కావూరి జిల్లా జడ్చర్ల నియోజక వర్గంలో శ్రీ కొత్తపల్లి నరసయ్య స్థానే శ్రీ సూర్య నారాయణ ఇప్పుడు ఇం. కాం. అభ్యర్థిగా నిర్ణయింపబడ్డారు. పాత పట్నం స్థానానికి శ్రీ వి. నారాయణ స్థానే శ్రీ కె. మోహన్‌రావు ఇం. కాం. అభ్యర్థిగా ఎంపికయ్యారు. శ్రీ మోహన్ రావు ప్రస్తుతం ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజక వర్గానికి శ్రీ కె. నరసింహారావును ఇం. కాం. అభ్యర్థిగా నిర్ణయించారు.

తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గానికి శ్రీ రుద్రరాజు రామలింగరాజు స్థానే ఆయన సోదరుడు శ్రీ చిన రాజును ఇం. కాం. అభ్యర్థిగా నిర్ణయించారు.

అమ్మనబ్రోలు స్థానానికి శ్రీ రామనాథ రెడ్డి స్థానే శ్రీ వి. నరసింహారెడ్డిని ఇం. కాం. అభ్యర్థిగా నిర్ణయించారు.

కడపజిల్లా కమలాపురం నియోజకవర్గానికి శ్రీ శివారెడ్డి స్థానే డాక్టర్ మయూరారెడ్డిని ఇం. కాం. అభ్యర్థిగా నిర్ణయించారు. శ్రీ రామనాథరెడ్డి శ్రీ శివారెడ్డి అభ్యర్థిత్వాలు రాకుండా చేయనివి కేవలం తెలివిందే.

అనంతపురంలోని యాకుతపురా నియోజకవర్గానికి ఇం. కాం. అభ్యర్థి శ్రీ జలీల్ ఖాన్‌కు బదులుగా నియోజకవర్గానికి శ్రీ ఎమ్. బాలయ్యను ఇం. కాం. అభ్యర్థిగా ఎంపిక చేశారు.

ఎనిమిదిగురు అభ్యర్థులతో వ్యతిరేకంగా నామినేషన్లు దాఖలుచేసిన కాంగ్రెసు అభ్యర్థులంతా 16 వ తేదీలోగా ఉపసంహరించుకోవలసిందే. క్రమశిక్షణ చర్యకు గురికావలసిందని పరిశీలకులు శ్రీ వెంకటస్వామి హెచ్చరించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ రాజీవ్ గాంధీ తేదీ నెల 18, 19, 20 తేదీలలో రాష్ట్రంలో ఇం. కాం. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని శ్రీ వెంకటస్వామి చెప్పారు.

అరకాసు బంగారం విలువ అర్థాంగి ప్రాణంకన్నా ఎక్కువ

చిదంబరం, డిసెంబరు 13:

అరకాసు బంగారం విలువ జీవిత భాగస్వామి ప్రాణంకన్నా ఎక్కువని నిర్ణయించుకున్న ఒక దౌర్భాగ్యుణ్ణి పోలీసులు అరెస్టు చేశారు.

వరకట్నం అనే అమ్మాయికి ఇక్కడికి దగ్గర్లోని చిన్నవడ్డణం గ్రామంలో పెళ్లయింది. పెళ్లినాటి ప్రధాన కానుకగా అల్లుడికి డీపాపతికి అరకాసు బంగారం పెట్టాలి, ఆయన పెట్టలేక 150 రొక్కం ఇచ్చారు, దాంతో ఆ అమ్మాయికి చిత్రహింసలు ఆరంభమయ్యాయి. ఆ అమ్మాయి మరణించింది. ఆ మర్నాడు అనుకోకుండా తూర్పున్ని చూడ్డానికి వెళ్లినట్లుగా పాడె మీద ఆమె శవం కనిపించింది, హఠాత్తుగా మరణించడం, తమకు తెలుపకుండా అంత్యక్రియలు ఏర్పాటుచేయడం ఆమెకు అనుమానం కలిగించి పోలీసులకు ఫిర్యాదుచేసింది. పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టంకి పంపారు. భర్త దేవుణ్ణి అరెస్ట్ చేశారు.



జంటనగరాల్లో ఎన్నికకాలంని వున్నారు. వివిధ పార్టీల నాయకులు బొమ్మలు, చిహ్నాలు చెయ్యడంలో బాగ నిమగ్నులైనారు. మీకు పార్టీ తేలాల్సేదు. బొమ్మ సరిగ్గా వచ్చిందా లేదా అన్నదే ముఖ్యం. అందుకే పట్టుగడ్డి వస్తే భగ్గుమనే ప్రత్యర్థి పక్షం వారున్ను ఒకరొకరు పక్కదారికి పెట్టి నిజాన న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

రాష్ట్రంలో 87 నామినేషన్ల త్రోసివేత

హైదరాబాద్, డిసెంబర్ 13

అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పరిశీలన సోమవారం పూర్తయింది. 58 స్థానాల్లో దాఖలయిన 87 నామినేషన్లు చెల్లవని ఎన్నికల సంఘం అధికార్లు నిర్ణయించారు.

22 నామినేషన్లు పడిన చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజక స్థానంలో పదింటిని చెల్లవని అధికార్లు నిర్ణయించారు.

ప్రమాణ పత్రం దాఖలు చేయనందుకు చాలా నామినేషన్లు తిరస్కరించారు. గత ఎన్నికలలో తమ ఖర్చు లెక్కలు దాఖలు చేయనందుకు కొందరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించారు. కొందరికి వయసు చాలని కారణాన మరి కొందరు అసలు ఒకట్లగానే నమోదు కానందున పోటీకి అనర్హులైనారు.

నెల్లూరుజిల్లా ఉదయగిరి నియోజక స్థానంలో నామినేషన్ వేసిన ఒక వ్యక్తి యావజ్జీవపడైనది అని సమాచారం అందినందున అతనినామినేషన్ త్రోసిపుచ్చారు.

విశాఖజిల్లా పెందుర్తి నియోజక స్థానంలో తెలుగుదేశం అభ్యర్థి నామినేషన్ పత్రం తిరస్కరించారు. ఆయన వాటిపై సంతకం చేయడం మర్చిపోయారు.

అయితే పత్రాలు నింపడంలో లోపాల వల్ల తిరస్కరించిన నామినేషన్లలో అధిక భాగం ఇండిపెండెంట్లివి.

నామినేషన్ల తిరస్కృతి గురించిన వివరాలు వివిధ నియోజక స్థానంనుంచి సచివాలయంలోని ఎన్నికల సంఘం కార్యాలయానికి ట్రంక్ టెలిఫోన్‌లో అందడంవల్ల విపరీతమైన జాప్యం జరిగింది.

ఎంతమంది?

అసలు నామినేషన్ల సంఖ్య 3859అని సోమవారానికిగాని తేలలేదు. చెల్లనివి పోను ఎంతమంది రంగంలో మిగిలేది మంగళవారానికిగాని తెలియకపోవచ్చు. 3897 మంది నామినేషన్లు వేసినట్లు ఆదివారంనాడు ఎన్నికల సంఘం అధికార్లు చెప్పారు. తర్వాత చూస్తేకొందరు అభ్యర్థులు ఒకటికిమించి నామినేషన్లు వేసినట్లు తేలింది.

కర్ణాటక, త్రిపుర అసెంబ్లీ ఎన్నికలలో కూడా నామినేషన్ల పరిశీలన సోమవారం పూర్తయింది. ప్రముఖుల నామినేషన్ లేవీతిరస్కరించబడినట్లు సోమవారంరాత్రికి వార్త అందలేదు. మొత్తం మూడు రాష్ట్రాలలోను 135 నామినేషన్లు త్రోసిపుచ్చారు.

ఇం.కాం. ఓటమి తథ్యం: వాజ్‌పేయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13:

బహుముఖ పోటీలు అనివార్యమైనంత మాత్రాన రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికలలో గెలవలేదని వి. జె. పి. అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ జోస్యం చెప్పారు. బహుముఖ పోటీలేనందువల్ల కాంగ్రెసుపట్ల ప్రజలలో ప్రబలిన కోపం తగ్గదని సోమవారం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో ఆయన అన్నారు.

కాంగ్రెస్ వ్యతిరేక వోట్లు చీలిక నివారించడానికి ప్రతిపక్షాలు ఐక్యసంఘటనకు వి. జె. పి. మొదటి నుంచీ ప్రయత్నించింది. కాని ఆ ప్రయత్నాలు విఫలం కావడం దురదృష్టకరమని ఆయన అన్నారు. అందుకే దీనికి ఎవరిని నిందించదలచామని, ప్రజలే తీర్పు చెబుతారని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కాదు పోటీ చేసిన 90 స్థానాలలో తమకు విజయావకాశాలు హెచ్చుగా వున్నాయని, అయితే కాదు అధికారంకోసం ఈ సారి ప్రాయత్నడడం లేదని ఆయన తెలిపారు. తమ అభ్యర్థులను హెచ్చు సంఖ్యలో గెలిపిస్తే వీ పార్టీగాని పార్టీలకలయికగాని అధికారంలోకి వచ్చినా దానికి మా వేసి, ప్రజాక్షేమాన్ని కాపాడడానికి వీలవుతుందని ఆయన ఆశాభావం ప్రకటించారు.

వి. జె. పి. పోటీ చేయనిచోట ఏ తెలుగుదేశంకు మద్దతు ఇచ్చే విషయం ఇంకా నిర్ణయించలేదని ఆయన తెలియజేశారు. కాదు పోటీ చేయని చోట కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వోటేయవలసిందిగా ప్రజలను విజ్ఞప్తి చేశామని, అక్కడ ఎవరికి వోటేయాలో ప్రజలే నిర్ణయించుకుంటారని ఆయన అన్నారు.

గుడివాడలో తెలుగు దేశంపై రోకళ్ళ దుద్దరు ఇవ్వడం గురించి ప్రశ్నించగా, దుద్దరు ఇవ్వడం అనేది ఇచ్చి పుచ్చుకునే రీతిలో వుండాలని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వోటు అంటే తెలుగు దేశంపై వోటు వేయడమనే అర్థంకాదని చెప్పారు.

పార్టీ మారితే కాదు సభ్యత్వానికి రాజీనామా చేస్తానని అభ్యర్థులు చేత ప్రమాణం చేయించి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడం అక్రమమని దగ్గదేనని, అయితే ఆ ప్రమాణానికి చట్టపరమైన గ్యారంటీ లేదని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. తమ పార్టీ కార్యకర్తలు అభిమానికి అనేక పైన లేంపడుతుండడంవల్ల వారికి టికెట్ ఇవ్వలేదన్నారు అట్టి ప్రమాణం చేయడం అవసరం లేదని ఆయన అన్నారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో తమ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి విస్తృతంగా ప్రచారం చేయిస్తున్నారని, పలువురు పార్టీ కేంద్ర నాయకులు రాష్ట్రంలో పర్యటించనున్నారని ఆయన చెప్పారు.

శ్రీ వాజ్‌పాయి సోమవారం నగరంలో బదు శాసనసభ నియోజకవర్గాలలో, (కార్వాన్, చాంద్రాయణగుట్ట, ముషీరాబాద్, మలక్‌పేట, హిమాయత్‌నగర్) వి.జె.పి. కార్యకర్తల సమావేశాలలో ప్రసంగించారు. మంగళవారం సనత్‌నగర్, కంటోన్మెంట్, సికింద్రాబాద్‌లలో తమ కార్యకర్తల నుద్దేశించి ఆయన ప్రసంగించారు.

వరంగల్ జిల్లాలో పర్యటనలో భాగంగా పరకాల, వరంగల్‌లలో ఈ నెల 16న, మెదక్‌జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం పేట, జిన్నారంలో ఈ నెల 17 న శ్రీ వాజ్‌పాయి పర్యటిస్తారు. ఆయన ఈ నెల 18 న మహబూబ్‌నగర్, చిత్తూరులో ప్రసంగించి, లేదోలు సాయంత్రం ఢిల్లీ చేరతారు. శ్రీ వాజ్‌పాయి ఈ నెల 26 నుంచి 28 వరకు రెండవసారి రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

కొత్తదాసు నామినేషన్ సక్రమం

హైదరాబాద్, డిసెంబరు 13:

హైదరాబాదు పట్టణంలోని మలక్‌పేట నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొత్తదాసు నామినేషన్ సక్రమంగా ఉందని రిటర్నింగ్ అధికారి శ్రీ బద్రీనారాయణ్ తెలియజేశారు.

తమ నామినేషన్ స్వీకరిస్తారో లేదో నన్న శంకలో కొత్తదాసు తమవెంట ఒక సీనియర్ న్యాయవాదిని తీసుకొని వచ్చారు. మలక్‌పేట నియోజకవర్గంలో దాఖలైన నామినేషన్లన్నీ సక్రమమేనని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. (దాస)

సబర్బన్ రెళ్లకు డిసెల్ ఇంజన్లు

హైదరాబాదు, డిశంబరు 13:

ఈ నెల 15వ తేదీ నుంచి జంటనగరాలలోని శివారు రైళ్లకు ఆవిరి ఇంజనులకు బదులుగా డిసెల్ ఇంజన్లతో నడుపుతారు. దీనివల్ల బొగ్గుసంఖ్య 8 నుంచి 12 వరకు తగ్గడం వీలవుతుంది.

ప్రాంతీయ పార్టీలను తిరస్కరించండి: ఓటర్లకు ఇం. కాం. పిలుపు

న్యూఢిల్లీ, డిసెంబరు 13:

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, త్రిపుర శాసన సభలకు జనవరి 5న జరుగనున్న ఎన్నికల దృష్ట్యా కాంగ్రెసు(ఇం) పార్టీ తమ ప్రణాళికను విడుదల చేసింది. సంయుక్త జట్ల, మరి, ప్రాంతీయ శక్తులను రెచ్చగొట్టే పార్టీలను ప్రోత్సహించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

జాతి సమైక్యత, సార్వభౌమాధికారం పరిరక్షణకు ఉద్దేశించబడిన విధానాన్ని పాటిస్తున్న కాంగ్రెసు (ఇం)కు వోటు చేయవలసిందిగా కోరింది.

15 పుటలు గల ఈ ప్రణాళిక ప్రతి పక్షం కార్యక్రమాలు సంయోగపరమయినవి కావని, సిద్ధాంతపరంగా వాటికి పొంక లేకపోయినా అవకాశవాద పొత్తులతో పార్టీ కలుపుకోవడానికి సిద్ధపడుతున్నాయని తెలిపింది.

ఆర్థిక సమస్యలు ప్రస్తావిస్తూ దోపిడీలు 1979లో 22.7 శాతం పెరిగాయని ఇది 1980లో 16.2 శాతానికి, 1981లో 5.4శాతానికి 1982లో ఇప్పటి వరకు 3.3 శాతానికి పడిపోయిందని ఈ ప్రణాళిక తెలిపింది.

ఆహారధాన్యాల ఉత్పత్తి 1980-81లో 12 కోట్ల 98 లక్షల 70వేల టన్నులు కాగా 1981-82లో 13 కోట్ల 20 లక్షల టన్నులకు పెరిగింది. బొగ్గు ఉత్పత్తి ఇదేకాలంలో 11కోట్ల 40లక్షల టన్నుల నుండి 78 కోట్ల 40 లక్షల టన్నులకు పెరిగింది.

మొత్తం జాతీయోత్పత్తి 80-81 లో 7½ శాతం పెరగగా 81-82 లో మరో 4½ శాతం పెరిగింది. ఇతర రంగాలలోను పరిశ్రమల స్థాపనలోను మరి కొన్ని ప్రోత్సాహాలు ఇవ్వడం వలన గణనీయమైన ఫలితాలు కనుపించాయి.

అరవ ప్రణాళిక పెట్టుబడులు రు. 97500 కోట్ల మేరకు వుండగలదు. ఈ లోగా పునఃసమీక్ష జరుగుతున్నది. సమరు అన్వేషణ - ఉత్పత్తి, బొగ్గు, రైల్వేలు, విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ వంటి కీలక రంగాలకు మరిన్ని ద్రవ్యాధారాలు సమకూర్చే ఆలోచన వున్నది.

సూత్రరహితమైన ప్రతిపక్షాల కలయికలు

ప్రతిపక్షాల సూత్రరహితమయిన పర్యటనలు, కలయికలు ప్రమాదమని ఇని విచ్ఛిన్న ధోరణులను పెంపొందిస్తాయని పార్టీ ప్రణాళిక హెచ్చరించింది.

"బలీయమయిన కేంద్రం వుండాలని కాంగ్రెసు (ఇం) నాయకత్వం వాంఛిస్తున్నది. అధికారానే జాతి సమైక్యత సమగ్రతలను పోషించబడిస్తుంది. అలాగే రాష్ట్రాలను బలంగానే కేంద్రం బలంగా అవావుతీవున్నది.

కాంగ్రెసు (ఇం) ప్రణాళికను కట్టుబడి వున్నది. ఇది అధికారానికి సాధనమనే ఉద్దేశంలో కాదు, దేశ ఐక్యత, అభివృద్ధికి ఇది ప్రాథమిక లక్షణం అనే భావంతోనే కట్టుబడి వున్నది" అని ప్రణాళిక వివరించింది.

దారిద్ర్యంపై పోరాటం కొనసాగించే 20 సూత్రాల కార్యక్రమం గురించి గూడా ప్రణాళిక ప్రస్తావించింది. మన సమస్యలు అన్నీ పరిష్కారం కాలేదని, విజయవంతమయిన ప్రతి యుద్ధంలోను కొన్ని క్రొత్త సమస్యలు సృష్టిస్తాయని తెలిపింది. దారిద్ర్య నిర్మూలనకై సాగే పోరాటం దీర్ఘమయినది, జటిలమయినదిగా వర్ణించింది.

జాతి ఐక్యతను బలహీన పరచే ధోరణిగల ఉద్యమాలను రెచ్చగొట్టే దేశ, విదేశ శక్తులను ప్రస్తావించింది. పాకిస్తాన్ ఆధ్యక్షుడిగా మరియు ఆయన సాయుధ సిబ్బంది బలం తమ ఇంటిలో అధ్యక్షులు రాని చోటనాయన చేర్కొన్నది.

పార్టీ ప్రణాళికను విడుదల చేస్తూ కార్యదర్శి శ్రీ మూపనార్, ఈ ఎన్నికలలో పార్టీని గెలిపిస్తే గ్రామాలలోను, జిల్లాలలోను పేదలకు మెరుగయిన భవిష్యత్తు వుంటుందని హామీనిచ్చారు.

శ్రీమతి గాంధీ నాయకులుగా దేశం తన లక్ష్యం దిశగా పురోగమిస్తోందని ప్రణాళిక స్పష్టం చేసింది.

అంతకు ముందు పార్టీ ప్రచార విభాగం సమన్వయకర్త శ్రీ శ్రీకాంతవర్మ ప్రణాళిక అంశాలను వివరించారు. కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మ, కోశాధికారి శ్రీ సీతారాం కేసరి కూడా ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

భారత్‌పట్ల విబంధ రాజ్యాల గౌరవం

విబంధరాజ్యాధినేతల 7 వ సమావేశం ఢిల్లీలో జరపాలని విబంధ రాజ్యాలు దీక్షగ్రహించడం గౌరవం పొందగా భారత్ పట్ల ఈ దేశాలు ఎంత గౌరవ భావంతో వున్నదీ వెలువడుతున్నది.

కాంగ్రెసు (ఇం) ఎన్నికల ప్రణాళిక ఈ విషయం చెప్పడమే కాకుండా విబంధ రాజ్యాలు సుస్థిరంగా వుండడానికి భారత్ కృషిచేస్తుందని వుందని సూచించింది. రాంగ్లాదేశ్, భూటాన్, బర్మా, పాకిస్తాన్, నైజీరియా, నేపాల్, శ్రీలంక, వంటి పొరుగు దేశాలతో సంబంధాలు మెరుగుపరచడం కోసం భారత్ గట్టిగా నిర్ణయించుకుంటుందని వివరించింది.

ఆసియా క్రీడలు

తొమ్మిదవ ఆసియా క్రీడలు జాతి ఆత్మవిశ్వాసానికి ఉజ్వల చిహ్నంగా ఆంధ్రప్రదేశ్, త్రిపుర, కర్ణాటక శాసన సభలకు జరిగే ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ (ఐ) అభివర్ణించింది.

భారీఎత్తున ఇలాంటి పనులను చేయగలవని భారత్ ప్రత్యక్షంగా చేసి చూపించిన ఇవి భారత్‌కి సౌభాగ్యాలను చాటుకోవడం పేర్కొన్నది.

ఆహ్వానము

మన ప్రియతమ నాయకురాలు

శ్రీమతి ఇందిరా గాంధి

ఎన్నికల ప్రచారానికై

రాష్ట్ర పర్యటన కార్యక్రమము



మన ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షత వహించెదరు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి కూడాపాల్గొనెదరు

తేది		స్థలము	బహిరంగ సభ సమయం
15-12-1982 బుధవారం	*	ఆదిలాబాదు	ఉదయం గం. 9-45
	*	ఉట్నూరు	ఉదయం గం. 10-30
	*	నిర్మల్	మధ్యాహ్నం గం. 11-15
	*	లక్సెట్టిపేట	మధ్యాహ్నం గం. 11-55
	*	నిజామాబాదు	మధ్యాహ్నం గం. 12-45
	*	నుదున్నూరు	సాయంత్రం గం. 2-15
	*	ఎల్లారెడ్డి	సాయంత్రం గం. 3-00
	*	కామారెడ్డి	సాయంత్రం గం. 3-45
	*	రామాయంపేట	సాయంత్రం గం. 4-35
	*	మెదక్	సాయంత్రం గం. 5-20
	*	జోగిపేట	సాయంత్రం గం. 6-30
	*	సంగారెడ్డి	సాయంత్రం గం. 7-20
	*	నర్సాపూరు	సాయంత్రం గం. 8-35
16-12-1982 గురువారం	*	ఆమలాపురం	ఉదయం గం. 7-10
	*	పెద్దాపురం	ఉదయం గం. 7-55
	*	కాకినాడ	ఉదయం గం. 8-35
	*	ఆడేళ్ల గూడెం	ఉదయం గం. 9-35
	*	భీమవరం	ఉదయం గం. 10-15
	*	ఏలూరు	ఉదయం గం. 11-00
	*	నర్సరావుపేట	మధ్యాహ్నం గం. 1-00
	*	బాపట్ల	మధ్యాహ్నం గం. 1-45
	*	పొన్నూరు	మధ్యాహ్నం గం. 2-35
	*	నిడాంపట్నం	మధ్యాహ్నం గం. 3-35
	*	రేపల్లె	సాయంత్రం గం. 4-05
	*	చీరాల	సాయంత్రం గం. 5-05
	*	తెనాలి	సాయంత్రం గం. 5-35
	*	దుగ్గిరాల	సాయంత్రం గం. 6-20
	*	మంగళగిరి	సాయంత్రం గం. 6-50
	*	పెద్ద కాకాని	సాయంత్రం గం. 7-20
	*	గుంటూరు	సాయంత్రం గం. 7-45
17-12-1982 శుక్రవారం	*	జేమరకొండ	ఉదయం గం. 6-15
	*	నల్గొండ	ఉదయం గం. 7-00
	*	కోదాడ	ఉదయం గం. 7-50
	*	సూర్యాపేట	ఉదయం గం. 8-35
	*	విజయవాడ	ఉదయం గం. 10-05
	*	ఖమ్మం పూరు	ఉదయం గం. 10-50
	*	వనపర్తి	మధ్యాహ్నం గం. 12-05
	*	నాగర్‌కర్నూలు	మధ్యాహ్నం గం. 1-15
	*	అచ్చంపేట	మధ్యాహ్నం గం. 2-10
	*	కల్వకుర్తి	మధ్యాహ్నం గం. 3-15
	*	జడ్చర్ల	సాయంత్రం గం. 4-20
	*	మహబూబ్ నగర్	సాయంత్రం గం. 5-20
	*	షాద్‌నగర్	సాయంత్రం గం. 6-50

సోదర సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయ ప్రార్థన.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (ఐ)

కాంగ్రెస్‌ల విలీనం దేశానికి మంచిది: ఇందిరా గాంధీ

కొచ్చిన్, డిశంబరు 13:

కేరళలో కాంగ్రెస్ (ఏ) మిత్రులను కాంగ్రెస్ (ఐ) లోకి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానించారు. ఈ పార్టీ కాంగ్రెస్ (ఐ) లో విలీనమైనందువల్ల కాంగ్రెస్ బలపడుచేగాక ప్రజాస్వామ్యం దేశసమైక్యత, సమగ్రత, సామ్యవాదం అభివృద్ధి అన్నవికి దోహదం జరుగుతుందని ఆమె అన్నారు.

అంబోలీ నాయకత్వంలోని ఈ పార్టీ ఇం. కాం. లో అంతరంగా విలీనమయ్యేందుకు ఏర్పాటయిన సదస్సులో ప్రసంగిస్తూ కేరళ రాష్ట్రానికి రెండు కారణాలున్నాయని ఒకటి రాజకీయమైనదని రెండవది ఆర్థికమైనదని ప్రధాన కేంద్రపాలిత కేరళ దారిద్ర్యాన్ని అధిగమించడమని అందువల్ల తనకు రెండవదే అనంతరం వుందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలలోను, కార్యక్రమాలలోను సమానత్వం గలవారు వీరిని అనుసరించి కేరళ ప్రజలు సేవ చేయగలందుకు కాంగ్రెసును చేరవలసిందుకు మరింత సంతోషంగా వుందని ప్రధాని అన్నారు. ఇది కేరళలో రాజకీయ సుస్థిరతకు, రాష్ట్ర సౌభాగ్యానికి దోహదం చేయగలదన్నారు.

శ్రీ కరుణాకరన్ మాట్లాడుతూ కేరళ రాజకీయ ప్రయోగాలకు ప్రసిద్ధి అని, ఇప్పుడు అన్ని ప్రయోగాలు పూర్తయిన తరువాత ఇం. కాం. మాత్రమే దేశ సమైక్యతను రక్షించగలదని, జనరాజ్యాలకి చేటుచేసే కార్యక్రమాలను అణచివేయగలదని ఆశిస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ కె. కరుణాకరన్ అన్నారు.

ఈ సమైక్యతా సభను ఇక్కడి మెరైన్ డ్రైవ్‌లో ఏర్పాటు చేశారు. ఈ సభకు ప్రధాన్యంగా జనంవచ్చారు శ్రీ కరుణాకరన్ అధ్యక్షత వహించారు.

శ్రీ అంబోలీ ప్రసంగిస్తూ కాంగ్రెస్ వారికి ప్రమతి గాంధీ నాయకత్వంలో గల సమూహం అదే మాత్రమే ఈ క్లిష్ట సంధిలో దేశాన్ని నడిపించగల సమర్థ పార్టీగా అదు పార్టీ విలీనం చేయడానికి కారణమయ్యారు. తమ అనుచరులలో ఒకే వ్యక్తిత్వం వున్న పార్టీలన్నీ ఇం. కాం. లోకి వచ్చి సమైక్య కాంగ్రెసును బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇం. కాం. వి. పి. ఎం. పరివారం ప్రజల కొంపను [illegible] రాగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ సమావేశం అనంతరం ప్రధాని పాలఘాట్ వెళ్ళి అక్కడికి సమీపంలోని అకత్తెత్తులో గం హోమందిక ఆలయాన్ని సందర్శించి దుర్గాదేవిని ప్రార్థించారు. ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిదిమంది సమంగుంటుల నూతన వస్త్రాలు ప్రధాని బహూకరించారు. వీరిలో బ్రాహ్మణ క్షత్రియులు, ఇతర కులాలవారు, హరిజనులుకూడా వున్నారు.

ఈ దేవాలయంలో అభయ హస్తానికి పూజలు చేస్తారు. ఈ హస్తం భూమినుంచి స్వయంగా ఉద్భవించిందని చెప్పుతారు.

కేరళలో పదమూడు గంటలు గడిపిన అనంతరం ప్రధాని ఢిల్లీ వెళ్ళారు.

నల్గొండలో ఇం. కాం. కు తిరుగుబాటు అభ్యర్థి గట్టి పోటీ

నల్గొండ డిసెంబరు 13: నల్లగొండ నియోజకవర్గంలో ప్రస్తుత ఇం. కాం. కాన సభ్యుడైన శ్రీ గుత్తా మోహన రెడ్డికి పార్టీ టికట్ లభించలేదు. ఈ నియోజకవర్గంలో ఇం.కాం.లో మరో పజన వలుకుబడిబడిగల్గిన శ్రీ చకిలం శ్రీనివాసరావుకు కూడా టిక్కెట్ లభించలేదు.

పై ఇద్దరికి సీటు లభించక పోవటం ప్రజలను దిగ్భ్రాంతులను చేసిందని చెప్పవచ్చు.

నియోజకవర్గంలో ఇం. కాం. లో మొదటివర్గం శ్రీ శ్రీనివాసరావుది. రెండవ వర్గం శ్రీ మోహన రెడ్డిది. ఒక వేళ స్థానికేతరులకు సీటు లభించినా స్థానికులకే లభిస్తుందని కార్యకర్తలు భావించారు.

జిల్లాకాని ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ వి. పురుషోత్తమరెడ్డివర్గానికి నల్లగొండ నియోజకవర్గంలో అత్యధిక సర్పంచుమద్దతుకానిసమితిఅధ్యక్షులమద్దతు గానలేదు. నల్లగొండ సమితి అధ్యక్షులు శ్రీ గోరాములు శ్రీ శ్రీనివాసరావును బలపరిచారు.

మిగతా ఇ.కాం.సర్పంచులు శ్రీనివాసరావు,మోహనరెడ్డివర్గాలకు సంబంధించిన వారు. ఈ నియోజకవర్గంలోహరిజన్ క్రిస్టు సర్పంచులు ద్వితీయ స్థానంలో వున్నారు. మున్సిపాలిటీ వి.జె.వి. ఆధిపత్యంలో వున్నది.

శ్రీశ్రీనివాసరావు, మోహనరెడ్డి టికట్ తగదాలో శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి మైనారిటి పేరుతో తన శిష్యుడైన శ్రీ నజీముద్దీన్‌కు టికెట్ యిప్పించి లాభపడ్డారు.ఈ సిటుకుదాదాపు 10 మంది స్థానిక మైనారిటి వర్గం నాయకులు దరఖాస్తు పెట్టగా, సూర్యాపేట వాస్తవ్యుడైన శ్రీ నజీముద్దీన్‌కు టికట్ లభించటం అందరికీ ఆశ్చర్యకరంగా వున్నది. శ్రీ నజీముద్దీన్ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఇప్పటి 22 శాతం మైనారిటీ ఓటర్స్ వున్నారు. జిల్లా కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులైన శ్రీ శ్రీనివాసరావుకు మిర్యాలగూడెం నియోజకవర్గానికి పార్టీ టికెట్ లభించింది. అందువలన ఆయన తన శిష్య రంగాన్ని అంతా మిర్యాలగూడెం తరలించి ఘనంగావూరేగింపుతో నామినేషన్ వేశారు.

నల్లగొండలో ప్రముఖ శాసనసభ్యుడు శ్రీ మోహనరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గ్రామాల నుండి సర్పంచులు, కార్యకర్తలతో వట్టణ వీధులలో పెద్ద వూరేగింపుగా వెళ్లి తన నామినేషన్ వేశారు. తాను నామినేషన్ వెయ్యకుంటే కార్యకర్తలు ఆత్మాహుతి చేసుకుంటామని బెదిరించారని, శ్రీ మోహన రెడ్డి చెప్పారు.

కాంగ్రెస్(ఐ) టికట్ లభించిన శ్రీ నజీముద్దిన్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వి. మల్లారెడ్డి తదితర కార్యకర్తలతో వెళ్లి నామినేషన్ వేశారు.

భారతీయ జనతా పార్టి పజన శ్రీ వోరుగంటి రాములు యువత కార్యకర్తలతో పాటు వూరేగింపులో గ్రామీణ ప్రజలు పాల్గొనటం విశేషంగా వట్టణ పౌరులు భావిస్తున్నారు.

తెలుగుదేశం పజన స్థానిక మున్సిపల్ కవున్సిలర్ శ్రీమతి గద్దం రుద్రమదేవి తన నామినేషన్‌ను వేశారు. ఆమె గ్రామంలో ఆమెకుదే తన ప్రచారం మొదలుపెట్టారు.

నల్లగొండ వట్టణంలో గోడలపై అభ్యర్థి పేరులోపాటు గుర్తు వేసి ప్రచారం చేయుటలో భారతీయ జనతాపార్టి ప్రదమ స్థానం వహించింది.

ఈ అభ్యర్థి గ్రామాలలో తనప్రచారం ముమ్మరం చేస్తున్నాడు.

జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీవారు గత వెలలోనే శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన వుంటుందని భావించి వట్టణ మంతా "హస్తం" గుర్తు వేయించారు.

తెలుగుదేశం వారు కూడా ఇంకా పేర్లు వ్రాయించటం మొదలుపెట్టలేదు.

కమ్యూనిస్టుపార్టీ వారు పోటీచేయుట లేదు. కానిజనతాపార్టీపజన న్యాయవాది శ్రీ పాశం చంద్రశేఖర్‌రెడ్డి నామినేషన్ వేశారు. జనతా అభ్యర్థికి కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వవచ్చు.

ఇండిపెండెంట్‌గా నామినేషన్ ఎందుకు వేశారని శ్రీ మోహన్‌రెడ్డిని అడుగగా నేను నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేశాను, నామినేషన్ ఉపసంహరణలోపుగా నాకు టికట్ యివ్వకపోతే పార్టీకి రాజీనామాచేసి ఇండిపెండెంట్‌గా పోరాడుతాను, నాకు ఇం, కాం.లోని యువకుల సర్పంచుల మద్దతువుందనిరుజువు చేస్తానని తెల్పారు. ఇంకా ఏ పార్టీ కూడ ప్రచార వేగాన్ని అందుకోలేదు. బి. జె. పి., తెలుగు దేశం పార్టీవారు వోటర్లను పరిచయం చేసుకుంటున్నారు. చాలామంది ఇండిపెండెంట్స్‌గా నామినేషన్ వేశారు. పార్టీ పక్షమునపై శ్రీ శ్రీనివాసరావు కూడ నామినేషన్ వేశారు. పార్టీ అధిష్ఠాన వర్గంలో సంప్రదించి విరమించు కుంటానన్నారు.

మజ్లిస్ పార్టీ వారు నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ యం. యు. దేగ్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించారు. కాంగ్రెస్(ఐ) అభ్యర్థి కూడ రంగంలో ఉన్నారు, ఉపసంహరణ ముగింపు తర్వాత ప్రచారం వేగం పుంజుకొనవచ్చు.

ఈ నియోజకవర్గం ఇం. కాం. సీటు ఫలానావార్కి వస్తుందని కొందరు, రాదని కొందరు చేయి రూపాయలవరకు పందేలు కాశారు. ఈ సీటు ఇరువర్గాల వార్కి ప్రతిష్టాకరమైనది. ఇందుకోసం అధిష్ఠానవర్గ సహాయాన్ని కూడా ఇం. కాం. నాయకులు కోరవచ్చు. నియోజకవర్గ ప్రజలు నిస్పృహతో నున్నారు. నల్లగొండకు మంచిగల సమర్థవాదకం పూర్తి కాలేదు. పైలు సిటుస్తున్నా. ఎక్స్‌ప్రెస్ రైలులేక ప్రజలు ఇబ్బందుల పాలవుచున్నారు. అనికధరలు: గడువులో దాటవడుచున్నవి. (వి)

సరిహద్దు సమస్యపై చైనా ఎత్తుగడలు

న్యూఢిల్లీ, డిసెంబరు 13

తూర్పు రంగంలో చైనా తన హక్కులు గురించి తిరిగి వాదించడం ద్వారా సరిహద్దు సమస్యపై భారత్‌పై నిగూఢమయిన వత్తిడి తెస్తోందని రక్షణ అధ్యయనాలు-విశ్లేషణ సంస్థలో చైనా వ్యవహారాల ప్రముఖుడు శ్రీ కె. ఎన్. రామచంద్రన్ వ్యాఖ్యానిస్తున్నారు.

అరుణాచల ప్రదేశ్ గురించి చైనా ఇటీవల ప్రస్తావించడం గురించి మాట్లాడుతూ, వెనుకటి "సీపా" ప్రాంతంలో 35 వేల చ.మైల్ ప్రాంతంపై చైనా హక్కులు కోరడం కేవలం లాంఛన ప్రాయమని, దీనికి అంత గట్టిగా పట్టుబట్టరని అన్నారు.

"సరిహద్దుల గురించి చైనా ఒక ప్యాకేజి పథకం రూపొందించింది. దీని నమసరించి పశ్చిమ రంగంలో చైనా ఆక్రమణ స్థితిని భారత్ గుర్తించాలి. అప్పుడు తూర్పు రంగంలో పెకింగ్ మహన్ రేఖను చైనా గుర్తిస్తుంది. ఇందుకు ఒప్పుకోనిచో అరుణాచల్ ప్రదేశ్‌పై చైనాహక్కును వదులుకోదు. చైనా పశ్చిమ రంగంలో 14500 చ.మై. భారత ప్రాంతాన్ని ఆక్రమించుకుని వున్నది." అని శ్రీరామచంద్రన్ అభిప్రాయ పడుతున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా నామినేషన్లు: అభ్యర్థుల బలాబలాలపై వ్యాఖ్య

మహబూబునగర్, డిశంబరు 13

మహబూబ్‌నగర నియోజకవర్గంలో సుమారు 11 గురు సభ్యులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇందులో కాంగ్రెస్ (ఐ), బి. జె. పి. తెలుగుదేశం సభ్యులు ఉన్నారు. ఇండిపెండెంట్ల బెదద ఎక్కువ కావడం మూలాన బి. జె. పి. తెలుగుదేశం సభ్యులు సగం వారు సగం వీరు చీల్చడం మూలాన కాంగ్రెసు (ఐ) కి ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి,అందులో జహూతెయిస్లాం నరసింహారెడ్డి కొన్ని ఓట్లు చీలిస్తే ఏదో ఓట్లు చీల్చడం ప్రారంభిస్తే...పలుకుబడి కొద్దిమేర్లు లేదాతో యెవరైనా ఒకరు గెలువగలరు.

శ్రీ, దామోదర్‌రెడ్డికి పలుకుబడి ఎక్కువ. అక్కడ శంకరరావుకు అతడి సహకారం లభిస్తే తెలుగుదేశం మాట గోవిందా. అప్పం పేటలో శ్రీ మహిందర్‌నాథ్ తెలుగు దేశం నుండి నిలిచారని కాదు ఆ క్కడ అతడు మొదటి నుండి చేస్తున్న సేవనుబట్టి అతడు గెలిచేఅవకాశమున్నది శ్రీ కిరణ్ కుమార్‌కు అక్కడ భవిష్యత్తు లేదని చెప్పుకుంటున్నారు.

కల్వకుర్తిలోశ్రీ జైపాల్‌రెడ్డి మొదటి నుండి అక్కడ చక్కగా ఉన్నాడు. కాంగ్రెస్ (ఐ) నుండి శ్రీ దుర్మారెడ్డి వస్తాడన్న నమ్మకంలేదు.

అత్మకూరులో కాంగ్రెసు (ఐ) మాట కాదు అక్కడ వ్యక్తిప్రభావం ఎక్కువ. శ్రీ సొమభూపాల్ వస్తాడని వదంతులు బయలుదేరాయి

జడ్చర్ల నియోజక వర్గం నుండి కాంగ్రెస్ (ఐ)నుండి సర్పంచుకు లభించినా అతని పలుకుబడి పూర్తిగా దెబ్బతినడం మూలాన అతడు గెలిచే అవకాశాలు మృగ్యమని చెప్పుకుంటున్నారు, తెలుగుదేశం భవిష్యత్తు మాట నిర్ణయించలేం,

నాగర్ కర్నూల్‌లో శ్రీ వి. యస్. గౌడ్ కాంగ్రెస్ (ఐ) నుండి తన పలుకుబడి చేత నెగ్గిరావచ్చు.

కొల్లాపూర్‌లో శ్రీ వెంకటేశ్వర్ రావు గెలిచిరాగలడని అందరు చెప్పుకుంటున్నారు. కోడంగల్లులో కాంగ్రెస్ (ఐ) కి భవిష్యత్తు అనలేలేదు తెలుగు దేశానికి సరియైన వ్యక్తి లేడు. ఏదియేమైనా శ్రీ సందారం వెంకటయ్య మంచి పలుకుబడి గల వారు కాబట్టి అక్కడ అతడికి గెలిచే అవకాశాలు ఎక్కువ కలవని చెప్పుకుంటున్నారు.

మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ (ఐ) కి భవిష్యత్తులేదని పలువురు పలు ఉహాగానాలు చేస్తున్నారు.

వనపర్తిలో శాసన సభ్యులుగా యింత వరకు పనిచేస్తున్న శ్రీ జయరాములకు కాంగ్రెస్ (ఐ)టికెట్టు లభించినా అక్కడ తెలుగుదేశం బాలికిష్టయ్యకి పలుకుబడి గలిగినందున అక్కడ అతడికి గెలిచే అవకాశాలు ఎక్కువని చెప్పుకుంటున్నారు.

గద్వాల: శ్రీది,కె, నమరసింహా రెడ్డి కాంగ్రెస్ (ఐ)నుండి గెలిచే అవకాశం వుంది, అక్కడ తెలుగుదేశం నుండి శ్రీ విజయమోహన రెడ్డి గెలిచే అవకాశం మృగ్యమవుతున్నారు.

అలంపూర్‌లో తెలుగుదేశం నుండి నిలిచిన టి. రజనీదాబు వస్తాడన్న విశ్వాసంలేదు శ్రీ లక్ష్మీ నరోజనీదేవికి అవకాశాలు జాస్తి వున్నట్టు చెప్పుకుంటున్నారు.

కోచ్చిన్‌లో ప్రధానికి ఘనస్వాగతం

కొచ్చిన్, డిశంబరు 13:

విమాన బలానికి చెందిన ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చిన ప్రధాని, కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతిగాంధికి ఘనస్వాగతం యిచ్చారు.

విమానాశ్రయంలో కేరళ గవర్నరు శ్రీ పి, రామచంద్రన్, ముఖ్యమంత్రి శ్రీ కె, కరుణాకరన్, కేరళ పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోని, కేరళ పి. సి. సి. (ఐ) అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్, డాక్టర్ వి.తిరర కాంగ్రెసు నాయకులు ప్రధాని గాంధికి స్వాగతం చెప్పారు.

టి.వి.లో ఈరోజు

ఉ॥ 10.25 నుండి లాహోర్‌లో ధారత్, పాకిస్థాన్ జట్లమధ్య జరుగుతున్న మొదటి క్రికెట్‌టెస్ట్ పోటీ ప్రత్యక్ష ప్రసారం.

సా॥ 7 గం॥ కు ధాగ్యవర్మిని, "మూర్ఖేళ్లపంట" నాటిక, వీణకచేరి - సుధాషిలోత్రి, షామ్-ఎ-గజల్, జాతీయ కార్యక్రమాలు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, డిశంబరు 13

హైదరాబాద్ మార్కెట్‌లో దరలు ఈవిధంగా వున్నాయి:

కిరాణం:

మహారి పాతవి	రు.	330.00
కొత్తవి	రు.	240.00
నాందెడు పాతవి	రు.	310.00
కొత్తవి	రు.	250.00
హంస పాతవి	రు.	240.00
హంస కొత్తవి	రు.	230.00
గోదుమలు విస్కి	రు.	310.00
రవ్వ	రు.	280.00
జొన్నలు తెల్లవి	రు.	210.00
ఎర్రవి	రు.	150.00
మొక్క జొన్న రకరకాలు	రు.	135.00
రాగులు	రు.	112.00
సజ్జలు	రు.	116.00
ముదాలు	రు.	282.00
మక్కలు	రు.	695.00
పెసలు	రు.	——
మిర్చి మేలిరకం	రు.	735.00
నువ్వు కొమ్ములు పొట్టవి.	రు.	500.00
వల్లిపాయలు	రు.	75.00
పసియాలు	రు.	500.00
కంతివండు	రు.	850.00
బెల్లం		
ఉమాబాద్ రకం	రు.	120.00
నవకాబిత్తి రకం	రు.	300.00

10 కిలోల కూరగాయల ధరలు:

హిస్సాంగంజి—		
బంగాళాదుంపలు	రు.	18.00
టమాటోలు	రు.	12.00
బెండకాయలు	రు.	14.00
వంకాయలు	రు.	20.00
పచ్చిమిర్చి	రు.	12.00
మీరాలం మండి:		
బంగాళాదుంపలు	రు.	18.00
టమాటోలు	రు.	14.00
బెండకాయలు	రు.	18.00
వంకాయలు	రు.	23.00
పచ్చిమిర్చి	రు.	11.00
సబ్జి మండి:		
టమాటోలు	రు.	13.00
బెండకాయలు	రు.	22.00
వంకాయలు	రు.	25.00
పచ్చిమిర్చి	రు.	16.00

పళ్ళమార్కెట్‌లో ధరలు

పచ్చఅరటిపళ్ళు డజను	రు.	26.00
మోసంబి 100	రు.	50.00
పనస 100		
నాటుకి దెబ్బిసియస్	రు.	160.00
మహారాజ	రు.	70.00
దాక్షి కె.జి.అనాపిషాహి		5.00
విత్తనాలు లేని రకం	రు.	9.00

కోడిగుడ్లు ధరలు

హైదరాబాద్, డిశంబర్ 13

బొంబాయి మార్కెట్ ధర

నూటికి యా.		42.00

హైదరాబాద్‌లో

రైతులనుండి కొనుగోలు ధర

నూటికి	యా.	38.00
బొకు ధర	రు.	40.00
చిల్లర ధర నూటికి	యా.	41.00

తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు గుడివాడలో నామినేషన్ దాఖలు చేస్తున్నారు.

తెలుగుదేశం ఎన్నికల చిహ్నం: రిట్ కొట్టివేత

హైదరాబాదు, డిశంబరు 13:

తెలుగుదేశం పార్టికి ఎన్నికల కమీషన్ ఏ ఎన్నికల చిహ్నాన్ని కేటాయించరాదంటూ దాఖలైన రిట్ దరఖాస్తును ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు త్రోసిపుచ్చింది. న్యాయమూర్తి శ్రీ పి. ఎ. చౌదరి ఆ దరఖాస్తును కొట్టివేశారు.

సర్వోదయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి.ఆర్.వి. శ్రీరామారావు ఈ రిట్ దరఖాస్తును దాఖలు చేసి ఉన్నారు.

'తెలుగుదేశం' అన్నపదం అలాంటి వైఖరులను ప్రోత్సహించదని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు.

ఫెడరల్ రాజ్యాంగ పరిధిలో ప్రాంతీయ రాజకీయపక్షాన్ని ఏర్పాటుచేయడం న్యాయసమ్మతమైనదిగానే భావించవచ్చునని, ఆ పార్టీ జాతీయ రాజకీయ సమస్యలగురించి పట్టించుకోకుండా ఫెడరేషన్‌లో భాగమైన ఒక ప్రాంతం సమస్యలకే అంకితమై పనిచేయడం ఫెడరల్ సూత్రాలకు అనుగుణమేనని భావించాలని శ్రీ చౌదరి తమ తీర్పులో వివరించారు.

'తెలుగుదేశం' అన్న పేరు ప్రజలలో విచ్ఛిన్న కరభావనలను, వర్గతత్వాన్ని ప్రకోపించ చేస్తుందనడం తెలుగువారి రాజకీయ, సాంఘిక వారసత్వం సరిగా అర్థం చేసుకోక పోవడమేనని ఆయన భావించారు.

భారతీయ సాహిత్యచరిత్రలో దేశభక్తి సాంఘిక బాధ్యతను బోధించే అమూల్య ధనం తెలుగు భాష అని ఆయన అన్నారు. అలాంటి భాషపట్ల ఆపరాభిమానాలు పెంపొందించేందుకు ఎలాంటి ఉద్యమం నిర్వహించినా, దానిని సంకుచిత దృక్షిరోచూచి వర్గతత్వాన్ని విచ్ఛిన్నకర ధోరణలను ప్రోత్సహించేదిగా అర్థం చేసుకోరాదని ఆయన అన్నారు.

రాజకీయ, ఎన్నికల ప్రచారంలో ఏపార్టీ అయినాన్యాయవిధానంలోనుపాలనా యంత్రాంగంలోను కూడా మార్పులు కోరేంత విశాలమైందిగా ఉండవచ్చునని చివరకి రాజ్యాంగాన్ని మార్చాలని ఓటర్లకు విజ్ఞప్తిచేసే అవకాశం దానికి ఉంటుందని శ్రీ చౌదరి తమ తీర్పులో పేర్కొన్నారు.

తెలుగుదేశానికి ఎన్నికల గుర్తును ఎలక్షన్ కమిషన్ తిరస్కరించడం ఆ పార్టీకున విధానాలను కార్యక్రమాలను అమోదించమని ప్రజలను నిర్బంధ్తి చేయడానికి గల హక్కులను తిరస్కరించడమే కాగలదని అన్నారు. అది రాజ్యాంగంలో సమానత్వ సూత్రంలోని రాజకీయ సమానత్వానికి విరుద్ధం కాగలదని ఆయన అన్నారు.

అలాచేస్తే రాజకీయ వ్యవస్థలను ప్రస్తుత స్థాయిలో స్తంభింపచేయడం కాగలదని, పోషణలేక, తిరుగుబాటు ద్వారా అవి మరణించడానికే అది దారి తీస్తుందని శ్రీ చౌదరి పేర్కొన్నారు.

హాకీలో భారత్‌కు మరో విజయం

మెల్‌బోర్న్, డిశంబరు 14:

ఇక్కడ జరుగుతున్న ఎసండా హాకీ టోర్నమెంట్ సోమవారం భారత్, నెదర్లాండ్ జట్లమధ్య జరిగినపోటీ హోరాహోరీగా సాగింది.

ప్రథమార్థంలో ఉభయజట్లు చెరి ఒక గోలు చేశాయి.

ద్వితీయార్థంలో ఉభయ జట్లలోని క్రీడాకారులు గోలుచేయడానికి ఎన్నో సార్లు ప్రయత్నించారు. కాని రక్షణ వలయాన్ని బేధించలేక పోయారు. అయితే అట చివరలో జలాలుద్దీన్‌రక్షణ వలయాన్ని చేదించి నెదర్లాండ్స్ గోలువైపు వెళుతుండగా నెదర్లాండ్స్ క్రీడాకారులు అడుకొనడంలో భారత్‌కు షార్ట్‌కార్నర్ లభించింది. ఈషార్ట్ కార్నర్‌ను వినీత్‌కుమార్ నేర్పుగా గోలులోకి కొట్టడంతో భారత్‌కు అంతిమ విజయం దక్కింది.

10 దేశాలు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది రెండవ విజయం ఇంతకు ముందు భారత్ పాకిస్థాన్‌ను వోడించింది. గ్రూప్ "ఎ. లో భారత్ సెమీఫైనల్స్‌కు చేరుకునే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

ప్రళయ రుద్రుడు	వెంకటేశ్ 70
మీరా, శ్రీదేవి, విజయ 70,	
రాజేశ్వర్, తిరుమల 70, సత్యం 70,	
రాధిక 70	
పట్టాభి సింహం	జితేంద్ర,
హార్డ్‌కోర్, కోటార్క్ 70, మీరా	
దిలీప్	
డ్రైవర్ రాముడు	అంజలి
జిల్లా రంగా	బాలాజీ
శ్రీ కృష్ణావతారం	శోభనబాబు
కలవారి సంసారం	దేవి 70,
జ్యోతి 70, చిత్రాలి	
ఆకలి రాజ్యం	వెంకటరమణ 70
ఓ ఆడది. ఓ మగాడు	సంధ్య 35,
బంధాలు అనుబంధాలు	సుదర్శన్ 70
బంధువులొస్తారు	శాంతి
పరాధి	దీపక్, అలంకార్
కదిలివచ్చిన కనకదుర్గ	సాగర్,
విజయలక్ష్మి.	
తరంగిణి	సంగం,
ఇలాంటి కోరికలు	సంధ్య 70,
పట్నంవచ్చిన పతివ్రతలు	సుభాష్,
దేవత	జయంతి
బొట్టిబిపులి	సుదర్శన 35
మేఘసందేశం	శారద
అడవి రాముడు	ప్రభాస్,
గృహప్రవేశం	శోభన
దయామయుడు	శ్రీలక్ష్మీటాకీస్
ఖిలాడీ శంకర్	నోబుల్,
రాజ్యలక్ష్మి	
పగబట్టిన సింహం	అమర్‌టాకీస్
మోసగాడు	వెలక్
శ్రీ కృష్ణ పాండవీయం	తారకరామ

హిందీ:

బుడ్-నార్	పరమేశ్వరి 35
జానీ ఐ లవ్‌యు	ఫర్‌హాన్ 70
అల్లా గోకులి 70, శ్రీ రంజ 70,	
పటాకా 70, షామ్ 70, అంజ 70,	
రాజాదిలీప్	
ఏస్ మాన్	రామకృష్ణ 35,
స్కైలాన్, అశా. మనోహర్	
కిషోర్	సుధా దీలిప్
డార్ దత్	మిథిపాలెస్
మేరానామ్ జోకర్	రామకృష్ణ 70
భగవత్	నిర్మితి
మేరీ ఆవాజ్ సునో	పద్మావతి
బతిమీజ్	అశోక్
ప్రేమరోగి	ప్రకాష్
ఆస్థాబాన్	ప్యాలా
జె ఇమాన్	విశ్రాంతి
బంగ్లీ	మూరత్
ఆశా	మంజు
ఎక్ కమారీ జోగయా	జమ్మద్, ప్రకాంత్
ముకద్దర్ కా సికందర్	పద్మ
శక్తి	ప్రభాత్ 35,
ఏక్	సంతోష్ 70,
నసీబ్‌హమారా	మహేశ్వరి,
హమారి బహూ అల్కా	సన్‌రంగ్
ఎక్ దూజే కేలియే	జూలీ టాకీస్
మొహబ్బత్ జిందగీహై	లత
జమీర్	రామ్‌థియేటర్
అబ్దుల్లా	కిల్పన
కీమత్	కమల్
జైత్‌యాత్రా	జియా టాకీస్

ఇంగ్లీషు:

ఇన్‌టిమోస్	టివోలి
డియా బాతిక్లిల్లి యువర్స్	నెర్లింగ్
10 విక్టిమ్	డ్రీంలాండ్
ప్యాట్రీ	సుధా 35
ఎన్‌టర్ డి డ్రాగన్	ఆనంద్
అబల్ ఏకెంట్ ఫ్రీట్	లిబర్టీ
డి జంగిలి బుక్	అమరావతి 70
మాన్ ఆన్ మూన్ డిమెన్	అమరావతి 70 (1-30)
జాన్ 2	కిషోర్
గోయింగ్ స్టెడీ	సంగీత 70
సూపర్ స్పూపర్	రాయలి
10 బ్లడ్స్ ఆఫ్ పారోట్	శ్రీనివాస 35
ఉమ్మైలవ్/"అవర్ మైన్ ఇన్ లాస్ ఎంజిలిస్"	షాహిన్
ఫర్ యువర్ బ్లడ్	ప్రభాత్ 70
ఓలవీ	రెటిహవుస్

ఉదయం సినిమాటి

తెలుగు:

దేవత	అంజలి మీనా
వయసుపిలిచింది.	ఆనంద్
ఇంట్లో రామయ్య	
వీధిలో కృష్ణయ్య	ప్రకాష్.
మొండితిరుగు	శ్రీదేవి, సుభాష్
పరకన్యం	బాలాజీ విశ్రాంతి మంజుల
యుగపురుషుడు	కిల్పన
ఒకబారి వంద తుపాకులు	పద్మావతి
ఎదురీత	విశ్రాంతి
రామ్ రాబర్డ్ రహీం	మనోహర్
మంచుపల్లి	పాండైజ్
దాగుడుమూతలు	వెంకటేశ్ 70
రాజమకుటం	శ్రీనివాస 35
ఇల్లంతా వందడి	కోటార్క్
గడుసుపిల్ల	సుధ 35
లాయర్ విశ్వనాథ్	సత్యం 70
రేచుక్క	సుదర్శన్ 70
యువతరం కదిలింది	సంధ్య 35
రాజేశ్వర్	
శరణం అయ్యప్ప	లిబర్టీ
యమకింకరుడు	పరమేశ్వర్ 35
కలవారి సంసారం	లత
అనంత రాగాలు	అమరావతి, దీపక్
హంతకులకు హనార్	శాంతి, మంజు
రాముడు భీముడు	సంగం
ఓ ఆడది, ఓ మగాడు	పటరాజ్
కదలివచ్చిన కనకదుర్గ	దేవి 70,
బంగారుబాబు	రాజ్యలక్ష్మి
తరాటి కిషుల	శ్రీ లక్ష్మీటాకీస్
కొత్త నీరు	సుదర్శన్ 35
వసంతకోకిల	సంధ్య 70
పురందరదాసు	శోభన

హిందీ:

జనాబ్	మీనా దీలిప్
మహా బ్రాహ్మణ్	సన్‌రంగ్
సుప్రభాత్ బిలాసీ	ప్రశాంత్
ధరం కరం	ఆనంద్
ఉమ్మీద్-బీస్	రాజాదీలిప్
ప్రేమ్ పూజారీ	ప్రభాత్ 35
చోరీ చోరీ ఐసా	కోటార్క్
తిస్రి మంజిల్	ప్రభాత్ 70
సంబంధ్	మహేశ్వరి
సుదక్	సంతోష్
జాదూదోనా	ఫర్‌హాన్
దిల్ తేరా దీవాన	సంగీత్
బజారి	షాహిన్
స్పైరీ	రాయలి
బూట్ పాలిష్	జమ్మద్
పికా	ఇమ
బసేరా	సత్య 35

ఇంగ్లీషు:

ది ఓడెన్	ప్రభాత్ 35 (1-45)
ది ప్రిన్స్ అండ్ ది పోరలి	సంగీత్ (1-45)

చిత్తూరు జిల్లాలో ఇం.కాం.వర్గాల మధ్య కొట్లాట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 13:

చిత్తూరుజిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ ఎ. మోహనరెడ్డి కార్యకర్తలను, మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ కె. సుధాకరరెడ్డి అనుయాయులు దాడిచేసి, శ్రీ మోహనరెడ్డి జీపును పాడుచేసి, స్వాధీనం చేసుకున్నట్లు ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలిసింది.

శ్రీ సుధాకరరెడ్డి రాష్ట్ర పౌరసరఫరాలమంత్రి శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి బావమరది. శ్రీ సుధాకర్‌రెడ్డి 1978 లో తంబళ్లపల్లి నియోజకవర్గంలో జనతా అభ్యర్థిగా పోటీచేసి, శ్రీమోహన రెడ్డి చేతిలో వోడిపోయారు. శ్రీమోహన రెడ్డి అనుయాయులై కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం శ్రీ సుధాకరరెడ్డి స్వగ్రామమైన కంచర్ల వెళ్లినప్పుడు ఈ దాడి జరిగినట్లు హైదరాబాద్‌లోవున్న శ్రీ మోహన్‌రెడ్డికి సమాచారంఅందింది.

శ్రీ మోహన్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధికి, ఎన్నికల కమీషనర్‌కు పంపిన టెలిగ్రాంలో తంబళ్లపల్లిలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరిగేట్లు చర్యలు తైకొనాలని, గూండాలనుండి ప్రజలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ మోహనరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ కె. విజయ భాస్కర్ రెడ్డికి, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామికి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కూడా మహజర్లు సమర్పించారు. నియోజక వర్గంలో కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తైకొంటామని ముఖ్యమంత్రి, ఇం.కాం. అభ్యర్థి శ్రీ మోహనరెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

మంత్రి శ్రీ అమరనాథ రెడ్డి తమ బావమరదికి తంబళ్లపల్లిలో సీటు యిప్పించడంలో విఫలమైనందున, శ్రీ మోహనరెడ్డి విజయావకాశాలను దెబ్బతీయాలని, బావమరదులు ఇద్దరూ కుట్ర పన్నారని, శ్రీ మోహనరెడ్డి అనుచరులు ఆరోపించారు. శ్రీ మోహనరెడ్డిని దెబ్బతీయడానికి శ్రీ అమరనాథ రెడ్డి, శ్రీ సుధాకర రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ టి. ఎస్. శ్రీనివాసులు రెడ్డితో కుమక్కు అయినట్లు ఆరోపిస్తూ అధిష్ఠానవర్గం ప్రముఖులకు వినతి పత్రాలు పంపినట్లు తెలిసింది.

మూడుస్థానాలకు ఐ.యు.ఎం.ఎల్.పోటీ

హైదరాబాద్, డిసెంబరు 13:

రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో మూడు స్థానాలకు తమ పార్టీ పోటీ చేస్తున్నదనీ, తమ పార్టికి, మజ్లిస్ ఇత్తెహాద్ ముస్లిమీన్ పార్టికి ఎన్నికల అవగాహన వుందనీ ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ రాష్ట్ర విభాగం అధ్య

శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము

తోట్లవల్లూరు, విజయవాడతాలుక

టెండరు-వేలం ప్రకటన

1. వేలము జరుగు స్థలము: శ్రీ వెంకటరామానికి రామ అనే దేవరాజు సత్రం వద్ద, విజయవాడ—2.
2. కాలము: ఉదయము 11 గంటలకు
3. తేది: 24—12—1982.

పబ్లిక్ డిపెన్సు గోల్డు బాండ్ల ద్వారా తీసుకొనబడిన 24 కేరట్ల స్టాండర్డు బంగారము అమ్మకము.

23—12—82 తేది ఉదయము 11 గంటలకు లోపుగా శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము ఆఫీసునందు దాఖలు కాబడిన టెండర్లు టెండరుదార్ల సమక్షమున వెంటనే ది. 24—12—82 తేదిన దేవాదాయ శాఖ జ్యాయలరీ వెరిఫికేషను అధికారి వారి సమక్షమున తెరువబడును. బహిరంగ వేలములో అమ్మకము 685 గ్రాముల బంగారము. టెండరు వేలము షరతులు వివరములకు దేవస్థానముఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

ఇట్లు

(బి. పాండురంగారావు)

కార్యనిర్వహణాధికారి

సూర్యాపేటలో నామినేషన్లు

సూర్యాపేట, డిసెంబరు 13

సూర్యాపేట తిరుపతిఆఫీసు అవరణలో సోమవారం వ్యవసాయశాఖ డెప్యూటీ డైరక్టరు సమక్షంలో ఈ క్రింది వారు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

శ్రీయుతులు 1 అనుముల పురి సోమదాసులు (ఇం కాం) (వనుకి శాసన సభ్యుడు) 2. బదరి జానకిరాములు (ఇం.కాం) 3. బొడ్డు వెంకట్రాంలు (ఇండిపెండెంటు) 4. కూరపంగ సైదయ్య (ఇండిపెండెంటు) 5. గంధి దేవయ్య (తెలుగుదేశం) 6. పగు మారయ్య (తెలుగుదేశం) 7. గుంటూరు జానయ్య (ఇండిపెండెంటు) 8. మిద్దె ఎల్లయ్య (ఇండిపెండెంటు) 9. గోలి కృష్ణ (మార్క్సిస్టు తెలంగాణా) 10. ఓ. పి. డి. అర్ (సి.పి.ఐ) 11. మెలినాటి సిద్రయ్య — (మార్క్సిస్టు లెనినిస్టు ఓ. పి. డి. ఆర్) 11. పుప్పాల కాయల ఉపేందర్ (కాం. జె) 12. బి. ఎం. రాజు (ఇం. కాం. టికెట్టు ఇవ్వబడిన అభ్యర్థి) 13. ఇట్టం పల్లి వాసోబు (మార్క్సిస్టు కమ్యూనిస్టు) 14. బొప్పని రాములు (మార్క్సిస్టు కమ్యూనిస్టు) (కం)

9 మంది తీవ్రవాదుల లచెస్టు

హైదరాబాదు, డిసెంబర్ 13:

నిన్నరాత్రి సూర్యాపేటలో కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు)కు చెందిన 9 మంది కార్యకర్తలను అరెస్టు చేసినట్లు పట్ల సంగతి తెలియజేస్తూ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ విభాగం కార్యదర్శి శ్రీ నోడ్ ఒక ప్రకటన చేశారు.

వీరు శాసనసభకు పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థికి ఓటు వెయ్యరాదని బహిరంగ సభలపై ప్రస్తుతంగా సూర్యాపేట పోలీసులు వారిని అరెస్టు చేశారని ప్రకటన తెల్పింది. అరెస్టు చేయబడిన వారిలో పార్టీ అభ్యర్థి శ్రీ గోలి కృష్ణ కూడా ఉన్నారు. వారిని ఇంతవరకు విడుదల చేయలేదు.

ప్లాస్టిక్ పేలుడు పదార్థాలకి అవరోధం కలిగించడానికి ఉద్దేశించబడినట్లు పార్టీ ఆరోపించింది. పార్టీ కార్యకర్తలను వేధించడమేగాక, అరెస్టు చేయబడిన వారిని వెంటనే విడుదల చేయాలని పార్టీ కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వాన్ని కోరింది.

ఈ విషయమై పార్టీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ వి. ఎల్. శివరాంను సంప్రదించినట్లు తెలియజేసింది.

చిలీ విమానం పతనం: 46 గురు మరణం

కాంటియాగో, డిసెంబరు 13:

ఒక చిలియన్ విమానం లా-పెరెనా నగరం సమీపాన కూలిపోయి కాలిపోయింది. అందులో వుండిన 46 గురు మరణించారు. ఈ రెండు ఇంజన్ల టర్బో—ప్రాప్ విమానం ఉదయం 10.30 ప.లకు లాపెరెనా విమానాశ్రయానికి దగ్గరలో కూలిపోయింది. మృతులలో ప్రముఖ చిలియన్ మహిళా జర్నలిస్టు విల్వియాపింటో, ఐదుగురు పిల్లలు వున్నారని డొమెస్టిక్ ఎయిర్ లైన్ సంస్థ ప్రకటించింది.

మడకశిర జూనియర్ కాలేజి విద్యార్థి యూనియన్

మడకశిర, డిసెంబర్ 13

మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్నికలలో అధ్యక్షుడిగా శ్రీ జి. అదినారాయణ ఎన్నికయినాడు. ఉపాధ్యక్షుడు శ్రీ యస్. సురేంద్రప్రసాద్, కార్యదర్శి శ్రీ జి. అర్. శివకృష్ణప్రసాద్, సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కుల్లాయప్ప.

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అనంతపురంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శన సందర్భంగా శ్రీ శారదా బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు "ముందడుగు" నాటకంలో ఒక సీను.

అనంతపురం జిల్లాలో టికెట్లు రాని ఇం.కాం, తెలుగుదేశం అభ్యర్థుల ఎత్తు పైఎత్తులు

అనంతపురం, డిసెంబరు 13:

టికెట్లు దొరకని కాంగ్రెస్ (ఐ), తెలుగు దేశం పార్టీ సభ్యులు ఇటీవల అనంతపురం పుట్టపర్తి పట్టణాలలో సమావేశమై ఇండిపెండెంట్లుగా పోటీ చెయ్యాలను కొంటున్నారు. వీరు ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్నారు. పోటీ చేయదలచు కొన్నవారు ఉరవకొండ మాజీ శాసన సభ్యులు శ్రీ బుక్కెట్ట బసప్ప, హిందూపురం శ్రీ కె. అంజినరెడ్డి, కదిరి శ్రీ సి. నారాయణ రెడ్డి (శ్రీ సోమగట్ట బయపరెడ్డి, పామిడి శ్రీ రవీంద్రరెడ్డి, పెనుకొండ శ్రీ జి. నర్సిరెడ్డి, శ్రీ వి. వి. యస్. అచార్ రత్నపురం శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, ఇంకా తదితరులు కలిసి పోటీ చేయవచ్చు, లేదా ఇతర అభ్యర్థులను ఎంపిక చేసి జిల్లాలో క్రొత్తరాజకీయ పరిణామాన్ని రూపొందించ నిశ్చయించారు. పామిడి శ్రీ బుదిరి శ్రీ నారాయణ రెడ్డికి వ్యతిరేకత వున్నందున ఇటీవల పెనుకొండ సమితి అధ్యక్షులు శ్రీ అర్.వి. ఆనకిరామ్ కి శ్రీ పామిడి బయపరెడ్డికి కొన్ని మనస్పర్థలున్నందున శ్రీ బి. నారాయణ రెడ్డి, శ్రీ ఆనకిరామ్ శ్రీ రవీంద్ర రెడ్డి చేయలు కల్పి కమ్యూనిస్టులలో శ్రీ సి. పూబిరెడ్డి, శ్రీ పూదవరెడ్డిని, లేదా శ్రీ గంపల రాఘవేంద్రరెడ్డి, శ్రీ తలమర్ల చిన్న నాగిరెడ్డినాని వీరిలో ఎవరినైనా ఒకరిని ఎంపిక చేసే విధంగా వ్యూహం పన్నారు. శ్రీ గోరంట్ల నాగరాజరావ్ వీరిలో చేయలు కల్పవచ్చు. శ్రీ పెదపల్లి చిత్తంబరరెడ్డి ఎన్నికల విషయము పట్టించుకొనే స్థితిలో లేరు. పెనుకొండలో శ్రీ వి. వి. యస్. అచార్, లేదా శ్రీ అర్. నాగిరెడ్డి గుట్టూరు వీరిలో ఎవరో ఒకరు పోటీలో వుండవచ్చు. శ్రీ అచార్‌కి ఎత్తుగడలు తెలుసు, అర్థికంగా మాత్రం వెనకడుగున్నారు. అయితే ఇతనికి చెన్నే కొత్తపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి, మాజీ సమితి అధ్యక్షులు శ్రీ వై. వెంకట్రమణ రెడ్డి, శ్రీ కె. రామచంద్రయ్య, శ్రీ జి. నర్సిరెడ్డి, పెనుకొండ పంచాయతీ సమితి మాజీ ఉపాధ్యక్షులు శ్రీ యం. సత్య నారాయణయ్య, శ్రీ యస్. చంద్రశేఖర్ శ్రీ అర్. నాగిరెడ్డి తదితర పంచాయతీల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు ధన సహాయంతో ప్రోత్సహించే అవకాశాలున్నాయి. అయితే శ్రీ అచార్ బయట పడటం లేదు. నియోజక వర్గములో మాత్రము తీవ్రంగా అరు మాసాల నుండి తిరుగుతున్నారు. ఒక దశలో శ్రీ అచార్ తిరస్కరించితే శ్రీ అర్. నాగిరెడ్డి రంగంలో వుండటం ఖాయం. ఇతనికి బంధువర్గ, కులవర్గముల సాయమున్నది. శ్రీ అచార్, శ్రీ నాగిరెడ్డి మధ్య ఏదో తేలితే ఇండిపెండెంట్ విజయం ఖాయం.

ఈ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరైనా పెనుకొండ, గోరంట్ల, గుత్తి నియోజకవర్గములలో పరాజయం ఖాయం. జిల్లాలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పర్యటిస్తే 8 లేదా 9 సీట్లు గెలుపు ఖాయం. యన్.టి.ఆర్ పర్యటించిన అభిమానులున్నా పెట్టుబడిదారీ విధానాన్ని బలపర్చినట్లగునని ఆ పార్టీకి ఈ జిల్లాలో గెలుపు కష్టం. పార్టీలు ఫిరాయించిన అభ్యర్థులైన వారికి సీట్లు ఇచ్చినందున అవకాశములు మరీ సన్నగిల్లాయి. కమ్యూనిస్టులకు ఒక స్థాన రిజర్వు. మిగతా స్థానాలు ఇండిపెండెంట్లవిజయం తథ్యం. అనంతపురంలో ఇండిపెండెంటుగా శ్రీ తరిమెల నాగిరెడ్డి భార్యను నిలబెట్టే ఆలోచనఉంది. ఈ నిర్ణయము సరియైనది. ఆమె ఒప్పుదల కుదిరితే అనంతపురం ప్రజలు ఆమె విజయానికి కంకణం కట్టగలరు.

మంచినీటి సరఫరా బంద్

హైదరాబాదు, డిసెంబరు 13:

ఈ నెల 14 న ఉదయం 6 నుండి అర్ధరాత్రి 12 గంటలవరకు పాత, కొత్త నగరాలకు, సయ్యదాబాద్, సనాతనగర్, ఆంధ్రా బాంకు కాలనీ, చెంచలగూడ, ఫతేబాద్ ఆర్మీ బ్లాక్, మూసారాంబాగ్, గడ్డి అన్నారం, మలక్‌పేట్, చిత్రపురి, అలీజేగ్, లక్ష్మీనగర్, ఎస్. బి. హెచ్. కాలనీ, ఎల్. ఐ. సి. ఉపకార్ ప్లాట్, సలీం నగర్, కొలాబేరా, చంచలగూడ ప్రెస్, అప్పర్‌బాగ్, ఆంధ్రా నగర్, సరూర్‌నగర్ కాలనీలలో మంచినీటి సరఫరా బంద్ అవుతుంది.

తాడిమర్రిలో వసతిగృహం

ధర్మవరం, డిసెంబరు 13

ధర్మవరం తాలూకా తాడిమర్రి గ్రామంలో వెనుకబడినతరగతి బాలుర వసతి గృహానికి సమితి అధ్యక్షులు శ్రీ జి. రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యఅతిథిగా శ్రీ జి. యస్. అర్. కృష్ణమూర్తి పద్మశ్రీ. సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటి డైరెక్టరు పాల్గొన్నారు. జిల్లాగిరిజన శాఖాధికారి శ్రీ వి. రామమూర్తి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. నరసింహం ఉపన్యసించారు. జిల్లా సాంఘిక సంక్షేమాధికారి శ్రీ యస్. కేశారెడ్డి స్వాగతం పలికారు. డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. యస్. అర్. కృష్ణమూర్తి ఒకటి నుండి మూడువరకు చదివే విద్యార్థులకు ఉచితపుస్తకాలను సాంఘిక సంక్షేమాధికారి శ్రీ జి. లక్ష్మీనారాయణప్ప పంచన సమర్పణ గావించారు.

తంతి-తపాలా శాఖ

టెండర్లు కోరుతూ ప్రకటన

హిందూపూర్ వద్ద పిచ్. సి.వో. మరియు ఎస్. పి. టెలిఫోన్ ఆఫీసు భవనమును లోపలి మరియు వెలుపలి సర్వీసులతో సహా నిర్మించుటకు గాను పి & టి సివిల్ విభాగము, పి. డబ్ల్యు. డి, సి. పి. డబ్ల్యు. డి., ఎం ఇ. ఎస్. మరియు రైల్వేకు చెందిన ఆమోదిత అర్హత గల కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన అంచనా రేటు టెండర్లు ఎగ్జిక్యూటివు ఇంజనీరు, పి & టి సివిల్ డివిజను నెం. II, బర్కత్‌పురా, హైదరాబాదు — 500 027 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు మొత్తం: రూ. 10,63,425. ధరావతు సొమ్ము: రు. 20,000. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు: రూ. 41-20. టెండరు డాక్యుమెంట్లు జారీకై ఆఖరు తేదీ: 27—12—1982. మ. 3 గంటల వరకు. గత అనుభవం కల్గిన టెండర్లు మాత్రమే ఒక్కొక్కటి రూ. 7.5 లక్షల విలువ గల రెండు భవనముల పనిని (ఆర్ సి సి ఫ్రేమ్డ్ స్ట్రక్చర్) లేదా అంతకు పైబడిన విలువగల పని & మొత్తంమీద 15 లక్షలు లేదా అంతకు మించిన విలువ గల ఇటువంటి భవన నిర్మాణమును సంతృప్తికరంగా నిర్వహించిన ఆమోదిత & అర్హత గల కాంట్రాక్టర్లు మాత్రమే ధరఖాస్తు చేయుటకు అర్హులు. కాంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్లు పొందుటకై ఇటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటును & ఇంజనీరు ఇచ్చారిచే సర్టిఫై చేయబడిన ఇంతవరకు నిర్వహించిన పనుల జాబితాతో గల తమకుగల అనుభవంను తెల్పు సర్టిఫికేట్/ టెస్టిమోనియల్స్ టెండరు దరఖాస్తుతో దాఖలపర్చవలెను. టెండర్లు తేది 29-12-1982 నాడు మ. 3 గం. వరకు అందుకోబడి, అదే రోజు మ. 3-30 గం. లకు తెరువబడును.

హైదరాబాద్ ఆల్విన్ లిమిటెడ్

వనస్థలిపురం, హైదరాబాదు-500 018.

టెండరు నోటీసు (2 వ పిలుపు)

ఈ క్రింద తెలిపిన పనిని చేయుటకుగాను ఈ పనులకు టెండరు పెట్టుటకు అర్హత గల ఎం. ఇ. సి., రైల్వేలు లేదా యితర పబ్లిక్ బాడీలకు చెందిన గుర్తింపబడిన రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన అయిటం రేటు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు:— హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్‌వంటు గల సివరేజ్‌ను కురియు ఇండస్ట్రియల్ వేస్టును శుభ్రపరచుట.

పని మొత్తం విలువ: రూ. 2.25 లక్షలు.

ధరావత్తు సొమ్ము డిపాజిట్: రూ. 5,625/-

పని పూర్తికి గడువు: పని ప్రారంభపు తేదీ నుండి 3 నెలలు.

టెండర్లు: చైర్మన్, హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్, వనస్థలిపురం, హైదరాబాదు—500 018 వారి పర్చేసింగు మేనేజరు (ప్లాంటు), ప్లాంట్ మేనేజర్, హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్, వనస్థలిపురం, హైదరాబాదు వారి కార్యాలయంలో 3-1-1983 తేదీ నాడు మ. 3-30 గంటలకు అందజేయుదుము. వాటి ఆదేరోజు సా. 4 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు డాక్యుమెంట్లను పెట్టు ఒకటి రూ. 25/- (తిరిగి యివ్వబడదు) లను ది హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్ పేర్న డిమాండ్ డ్రాఫ్టుద్వారా చెల్లించి డిప్యూటీ ఎగ్జిక్యూటివు యింజనీరు (సివిల్), హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్, వనస్థలిపురం, హైదరాబాదు — 500 018 వారి నుండి తేది 27-12-1982 నుండి 30-12-1982 వరకు పొందవచ్చును. ఏ కారణం తెలియజేయ నవసరం లేకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు గాని లేదా తిరస్కరించుటకు గాని చెయిర్మెన్ అధికారం కలిగి యున్నారు.

చేయిర్మెన్,

హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్,

వనస్థలిపురం, హైదరాబాదు-500 018.

టెండరు నోటీసు

ఈ దిగువతెలియపర్చిన పనులకు భారతరాష్ట్రపతి తరపువసీలుచేసిన బిటుం టేటు టెండర్లను, పి.అండ్.టి.సివిల్ విభాగము, పి.డబ్ల్యు.డి, ఎం.ఆర్.ఎస్, రైల్వేస్ మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డిలలో తగిన తరగతులలో గుర్తింపు పొంది, గత ఐదు సంవత్సరములలోనూ కనీసం రు. 3 లక్షల అంతకుమించిన విలువగల టెండరు భవననిర్మాణ పనులను సంతృప్తికరంగా పూర్తిచేసిన (ఆర్.సి.సి. ఫ్రేమ్‌డ్ స్ట్రక్చర్స్) కంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.అండ్.టి.సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ—10 వారు కోరుతున్నారు. టెండర్లకు ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను, పై కాలములో తగినతరగతులలో గుర్తింపుపొందిన కంట్రాక్టర్లు గాతగునిదర్శనములను. భవననిర్మాణమువనులలో అనుభవమునుసూచిస్తూ ఆయాఇన్‌ఛార్జి ఇన్ ఇంజనీర్లు ఒసగినసర్టిఫికేట్లను దాఖలుపర్చినవారికి టెండర్లు జారీచేయబడును. టెండరు డాకుమెంట్లు జారీచేయుటకు, టెండర్లు స్వీకరించుటకు, తెరచుటకు గడువుతేది, సమయం ఈక్రింద తెలియపర్చడమైనది.

వ.నెం.	పనిపేరు		
		నరసరావుపేట టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆవరణలో సిబ్బందికి క్వార్టర్సు నిర్మాణం (బ్లాకు II 3 నెం బ్లాకు III— 3 నెంబర్లు) ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరీ ఇన్‌స్టలేషన్స్ పనులతో సహా.	నరసరావుపేట వద్ద మైక్రోవేవ్ సిబ్బందికి క్వార్టర్సు నిర్మాణము (బ్లాకు III-2 నెం.) బ్లాకు I-1 నెం) ప్రహరీగోడ, ఇంటర్నల్, రోడ్డు పనులతో సహా
1	2		3
1.	పని అంచనా విలువ	రు. 299584	రు. 2,30,211
2.	పనిపూర్తి చేయవలసిన కాలము.	11 మాసములు	10 మాసములు
3.	ఇ.ఎం.డి.	రు.7490	రు. 5755
4.	టెండరుఫారం వెల	రు.31—20పై	రు. 31—20పై
5.	టెండర్లు జారీచేయుటకు చివరితేది సమయం	27.12.82 సా 3గం	27.12.82 సా 3 00గం
6	టెండర్లు స్వీకరించు ఆఖరుతేది	29.12.82 సా.3.00వరకు	29.12.82 సా.3.00గం.వరకు
7.	టెండర్లు తెరచుతేది.	29.12.82 సా.3.30గం.	29.12.82 సా. 3.30గం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — అటవీ శాఖ

డివిజనల్ ఫారెస్ట్ ఆఫీస్, లాగింగ్ డివిజన్, నంద్యాల

Rc. No. 630/82 - L4 తేది: 1-12-82

టెండరు నోటీసు

కర్నూలు జిల్లా, నంద్యాల లాగింగ్ డివిజన్‌లో గల కూపెల నుండి అటవీ ఫలసాయం అనగా కలప, వంటచెరకు మరియు వెదురును పేకరించుటకై సీలు వేసిన టెండర్లు 5-1-83 నాడు సా. 4 గం.లకు లేదా అంతకుముందుగా చేయుట్లు రూ క్రింది పంతకందారునిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. అటవీ ఫలసాయం పేకరణ అనగా:— కూపెస్థలమునుండి వంటచెరకు నరకుట, మరియు పేర్చి పెట్టుట, తోమాస్టిక్ కలప మరియు వంటచెరకు కూపెలందుల మధ్యలోని కలపను వడగొట్టుట దుంగలుగా చేయుట, ఈడ్చుట మరియు విడగొట్టుట, వెదురు కూపెలలో లోపల వెదురుల పేకరణ మార్గంవద్ద వెదుళ్లను వడగొట్టుట, బాగుచేయుట, మరియు పేర్చుట మరియు ఈ డివిజన్‌కు చెందిన సీలు డిపోవద్ద యీ కార్యాలయంచే జారీ చేయబడిన Rc. No. 630/82-L4 తేది 21-10-82 నందు జారీచేసిన టెండరు నోటీసులోని నిబంధనల ప్రకారం పేర్చిపెట్టుట.

(2) టెండర్లు 5-1-83 నాడు సా. 4 గం.లకు అందుకోబడి, అదే రోజు సా. 4.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

(3) కూపెల వివరాలు, ప్రతి కూపెనందుగల ఫలసాయం పరిమాణం వగైరా వివరాలుగలవి మరియు యితర నిబంధనలుగల టెండరు పారములు రు. 15.77 (అక్షరాల పదిహేను రూపాయలు మరియు డెబ్బది ఏడు పైసలు మాత్రం) లను "882 Caah Forest Remittances – Logging Division. Nandyal" అను హెడ్‌కు ఖజానాలో చెల్లించి పొందిన చలాను డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, లాగింగ్ డివిజన్, నంద్యాలవారి కార్యాలయంలో దాఖలుపర్చి పొందవచ్చును. ఈ పనిని దశలవారి కార్యక్రమంలో 31-3-1983 నాటికి పూర్తి చేయవలెను.

(4) ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు గాని అధికారం కలిగి యున్నారు.

(సం) కె సి ఆగాస్టిన

డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్

లాగింగ్ డివిజన్, నంద్యాల.

D.P.R. No. 2314/Advt./C2/82

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

తిరుపతి, ఎస్. వి. సంగీత కళాశాలకు అనుబంధముగా గల, తిరుపతి, ఎస్.వి. విశ్వవిద్యాలయము టి. టి. డి. పాఠశాలలో ఈ దిగువ తెలియపర్చిన వుద్యోగాలలో ఖాళీగా వుండబోవు ఖాళీలకు దరఖాస్తులను అర్హత గల అభ్యర్థులనుండి ఈ ప్రకటన వెలువడిన తేదినుండి 10 దినములలోగా కోరబడుచున్నవి.

నాదస్వరం టీచరు ..... 2 ఖాళీలు

డోలు టీచరు ..... 2 ఖాళీలు

స్కేలు: రూ. 290—11—400—15—520. (1974 స్కేలు)

విద్యార్హతలు :-

డోలు టీచరు:— (1) కనీస విద్యార్హత: 8వ తరగతి ఉత్తీర్ణతతోనే సమానార్హత. భారతదేశంలోని ఒక యూనివర్సిటీ లేదా ప్రభుత్వము నిర్వహించిన డిప్లొమా లేదా సెర్టిఫికేట్ పరీక్షలు డోలు ప్రధానాంశముగా ఉత్తీర్ణులై యుండవలెను. ఒక పాఠశాల, లేదా కళాశాలలో కనీసం ఐదుసంవత్సరములబోధనానుభవము, లేదా 5 సంవత్సరముల ప్రత్యక్షానుభవము ఉండాలి.

లేదా :—

సంప్రదాయ డోలు విద్వాన్ అయివుండి, సంగీతంలో 15 సంవత్సరముల అనుభవము, అందులో ఐదు సంవత్సరములకు తగ్గకుండా, డోలువాద్యముపందునూ, నాదస్వరంతో పాటు ఏ. ఐ. ఆర్.లో కచ్చేరీచేసిన అనుభవం వుండవలెను. ఇటువంటి వారి విషయంలో కనీస విద్యార్హతలు సడలించబడును. తెలుగు వ్రాయనూ, చదవనూ తప్పనిసరిగా తెలిసియుండవలెను.

నాదస్వర టీచరు: (1) కనీస విద్యార్హత: 8వ తరగతిఉత్తీర్ణత, లేదా సమానార్హత, డోలు, నాదస్వరం, ప్రధానాంశములుగా డిప్లొమా లేదా సెర్టిఫికేట్ పరీక్షను ప్రభుత్వములేదా ఒకయూనివర్సిటీ నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులై యుండవలెను. ఒక పాఠశాల లేదా, కళాశాలలో కనీసం ఐదు సంవత్సరముల బోధనానుభవం ఐదుసంవత్సరముల ప్రత్యక్షానుభవంవుండాలి.

లేదా :—

సంప్రదాయ విద్వాన్ అయివుండి కనీసం 15 సంవత్సరములు సంగీతంలో అనుభవం వుండాలి. ఇందులో 5 సంవత్సరములు బోధనానుభవంవుండాలి. ఏ. ఐ. ఆర్.లో నాదస్వర కచేరీలుచేసిన అనుభవం గలవారి విషయంలో కనీస విద్యార్హతలు సడలించబడును. తెలుగు చదవనూ, వ్రాయనూ తప్పని సరిగా తెలిసియుండవలెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్, ఏ. పి., హైదరాబాద్.

పత్రికా ప్రకటన

1983 వ సం॥నకు రాష్ట్రములోని కమర్షియల్ మరియు టెక్నికల్ సంస్థల గుర్తింపు

1983 వ సంవత్సరంలో సెక్రటరీ, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్, ఏ. ఏ., హైదరాబాదు వారిచే నిర్వహించబడు టైపు రైటింగ్, షార్ట్‌హాండ్ మరియు అకౌంటెన్సీ, బ్యాంకింగ్, కమర్షియల్ జియోగ్రఫీ (లోయర్ మరియు హయర్ (గ్రేడులు) వంట కమర్షియల్ సబ్జక్టుల యందు ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు తమ సంస్థలలో శిక్షణ పొందిన అభ్యర్థులను పంపుటకు వీలుగా 1983 వ సం. లో తమ సంస్థను పరిక్షిత్తు / రెన్యువల్ మరియు 3 యేండ్ల కాలం గుర్తింపు పొందగోరు రాష్ట్రములోని కమర్షియల్ మరియు టెక్నికల్ సంస్థల ప్రిన్సిపాల్స్/మేనేజర్లు మరియు యజమానులనుండి నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

(2) గుర్తింపు కోసం పంపు దరఖాస్తుతో పాటుగా పరిక్షిత్తు / రెన్యువల్స్ / మూడు యేండ్లకుగాను క్రమంగా రు 15/- రు. 10/- రు. 30/- లను ఈ దిగువ హెడ్ ఆఫ్ అకౌంటునకు ఖజానాలో గాని లేదా బ్యాంకునందు గాని, చెల్లించి పొందిన ఒరిజినల్ చలానాను జతపరచి పంపవలయును.

077 Education. 05 [F] Tech. Edn.
Tution Fees and other Fees
[Fee for recognition]

(3) దరఖాస్తులో పాటుగా ప్రిన్సిపాల్ / ఇన్‌స్ట్రక్టర్ల యొక్క విద్య మరియు సాంకేతిక అర్హతలు తెలుపు సరి సర్టిఫికేట్ల యొక్క అటెస్టెడ్ కాపీలు మరియు సంస్థ యొక్క స్కెచ్ ప్లాను జత పరచి పంపవలెను. ఒక వేళ సరిక్షిత్తుగా గుర్తింపు కోరే సంస్థలు ఈ ప్రకటన జారీ చేసిన తేదీ లగాయతు 6 నెలల కాలము నుండి సాంకేతిక విద్యలో విద్యార్థులకు శిక్షణ కొనసాగిస్తూ వుండవలెను.

(4) దరఖాస్తుకుగాను అభ్యర్థన పెట్టుకొని దీనితోపాటుగా స్వంత చిరునామా గల కవరును జతపరచి పంపి, డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి నుండి గాని లేదా రాష్ట్రంలో గల ప్రభుత్వ పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ నుండి గాని పుచ్చుకొంటగా పొందవచ్చును.

(5) పూర్తి వివరాలుగల దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, రూమ్ నెం. 8, పొన్నాలా భవన్, 5 వ అంతస్తు, ఏ. పి. హైదరాబాదు వారి కార్యాలయంనకు 30.12.82 నాడు లేదా అంతకుముందుగా చేరునట్లు పంపవలెను, నిర్ణీత తేది దాటి చేరినవి, లేదా లోపాలుగలవి లేదా సరియైన సమాచారం లేకుండా అసంపూర్తిగా నున్నవి లేదా చలానులేని దరఖాస్తులు తిరస్కరించబడును. బలమైన కారణంవల్ల దరఖాస్తు ఒకసారి తిరస్కరించవచ్చునని యీ విషయంలో ఎట్టి పరిస్థితులలోను ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

స్టేషన్: హైదరాబాదు.

తేది: 1-12-1982

అమితాభ భట్టాచార్య,

సెక్రటరీ.

DIPR No. 2318/Advt/C2/82

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna, Phones: 36992, 35867

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు.డి. రహదార్లు — భవనముల శాఖ

సంవత్సరము 1983-84 రేవులు మరియు టోలుగేటులు వేలంపాట నోటీసు-కాకినాడ డివిజను 1-4-83 టు 31-5-84

కాకినాడ రహదార్లు—భవనములశాఖ భాగములో చేరియున్న ఈ దిగువ చెప్పబడిన రేవులను మరియు టోలుగేటులు షెడ్యూలులో నిర్ణయించిన సంవత్సరమునకు నడుపుకొనే హక్కు ఆరేవుకెదురుగా గుర్తించబడిన తేదీలో "మద్రాసు కెనాలు మరియు పబ్లిక్ రేవుల లక్కులు" మరియు సబ్‌సెక్షను సెక్షను 9, 1851" అనుసరించి సాయంత్రము 3—30 గంటలకు షెడ్యూలులో ఉదహరించిన ఆఫీసరుచే కవులచేయబడును. సదరుకవులుపాట తాలూకు అన్నిషరతులు మరియు కార్యాలయము నుండి వేలంవేయు రుసుము వివరములుకాకినాడ ఎగ్జిక్యూటివ్ యింజనీరు—రహదార్లు—భవనములశాఖవారి కార్యాలయము నుండి వేలంవేయుతేదీకి 2దినములు ముందునుండి వేలంవేయు తేదీవరకు రుసుము రూ.10—45 చెల్లించి కార్యాలయము పనిచేయు వేళలయందు పొందవచ్చును. ఈరుసుము ఏ ట్రజరీలోనైనా 882పి.డబ్ల్యు.డి III హో.ఆర్.నద్దుకు ఎగ్జిక్యూటివ్‌యింజనీరు రహదార్లు, భవనములశాఖ, కాకినాడవారిపేర జమకట్టవలెను. పాటకాలమందు కావలసినధరావత్తుసొమ్ము క్రింద గువ షెడ్యూలులో రేవుకెదురుగా గుర్తించబడినది.

పాటదారులు పాటకాలమందు తమ మోతుబరి సర్టిఫికేటు మరియు ఆదాయపువన్ను చెల్లింపుసర్టిఫికేట్ దాఖలుచేసి కొనుమా ధరావత్తుసొమ్ము చెల్లింపుకు జిల్లాలోని పాలూరు ట్రెజరీలోగాని లేక ఏ ట్రెజరీలోగాని 843 సివిల్ డిపాజిట్స్ పి.డబ్ల్యు.డి. డిపాజిట్సుసెక్యూరిటీ జమకట్టి చలానా విధిగా దాఖలు పర్చవలెను. సదరుగాని పట్టీపూరిత ధృవపత్రములు గాని యితర విధముల జమలు అంగీకరింపబడవు.

షెడ్యూలు

| నెం. | రేవుపేరు | సంవత్సరము నుండి వరకు | మోతుబరి సర్టిఫికెట్ సొమ్ము | వేలంవేయ